క్లుప్తంగా

పనుల గుర్తింపుపై అవగాహన



అంపావల్లిలో పనుల గుర్తింపుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

బలిజిపేట: 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధిపనుల గుర్తింపునకు గ్రామాల్లో చిత్రాల ద్వారా అవగాహన కల్పించారు. అందులో భాగంగా ఎంపీడీఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం జనార్దనపురం, అంపావల్లి గ్రామాల్లో పనుల గుర్తింపుపై అవగాహన కల్పించిన అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ పంచాయతీల్లో అవసరమైన పనులను గుర్తించాలని సూచించారు. రైతులు, ప్రజలకు పనుల గురించి వివరించారు. ఏఏ రకాల పనులకు అనుమతులు లభిస్తాయో తెలియజేశారు. గ్రామానికి ఉపయోగపడే పనులను ప్రణాళికలో పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ కేశవరావు, సిబ్బంది, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బలిజిపేట: మండలంలో బుధవారం ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సింహాచలం తెలిపారు. చిలకలపల్లి సబ్ స్టేషన్ వద్ద మరమ్మతులు నిర్వహించనున్నందున విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

పోలమాంబ ఆలయంలో రుద్రాభిషేకం



పోలమాంబ ఆలయంలో రుద్రాభిషేకం చేస్తున్న భక్తులు

మక్కువ: ఉత్తరాంధ్ర ఇలవేల్పు శంబర పోలమాంబ అమ్మవారి ఆలయంలో మంగళవారం ఈఓ వి.రాధాకృష్ణ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం జరిపించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు ఆలయానికి చేరుకోగా, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రస్ట్ బోర్డు చైర్మన్ పూడి దాలినాయుడు, కమిటీ సభ్యులు చర్యలు చేపట్టారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి సన్నిధిలో రుద్రాభిషేకం నిర్వహించారు.

లూథరన్ చర్చిలో పాస్టర్స్ అప్రిషియేషన్ డే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురంటౌన్: పట్టణంలోని లూథరన్ చర్చిలో మంగళవారం జరిగిన పాస్టర్స్ అప్రిషియేషన్ డే కార్యక్రమంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు పాల్గొన్నారు. 2020లో కరోనా సమయంలో మన ప్రాంత ప్రజలకు ఎంతగానో సేవలు అందించిన మన అన్న జాన్ మోసెస్ దుస్సికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగారావు చెప్పారు. పాస్టర్స్ వెల్ఫేర్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో బెలగాం ప్రాంతంలో గల లూథరన్ చర్చిలో దైవ సేవకుల సమక్షంలో నిర్వహిస్తున్న పాస్టర్స్ అప్రిషియేషన్ డే కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే జోగారావును పాస్టర్స్ అందరూ కలిసి ఘనంగా సత్కరించి దేవుని దీవెనలు అందజేశారు.కార్యక్రమంలో పాస్టర్స్ సంఘం పెద్దలు, పాస్టర్స్ పాల్గొన్నారు.

తూటికాడ కషాయంతో దోమపోటు నివారణ

రాజాం: తూటికాడ కషాయంతో వరిలో వచ్చే సుడిదోమ, తెల్లదోమ తెగుళ్లతో పాటు దోమపోటు నివారణ సాధ్యమవుతుందని ప్రకృతి వ్యవసాయం ఎల్‌వన్ రమాదేవి అన్నారు. మంగళవారం మండలంలోని నందబలగ గ్రామంలో తూటికాడ కషాయం తయారీపై అవగాహన కల్పించారు. 30 లీటర్ల ఆవు మూత్రంతో పాటు 20 కిలోల తూడికాడ ఆకులు సేకరించి, కషాయంగా తయారు చేసుకుని, పంటపై పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ఐసీఆర్‌పీలు కె.లక్ష్మి, టి.అరుణ తదితరులు పాల్గొన్నారు.

రేగిడి: మండలంలోని చాటాయివలస గ్రామంలో తూటికాడ కషాయం తయారీపై మంగళవారం అవగాహన కల్పించారు. మండల వ్యవసాయాధికా రి జి.మురళీకృష్ణ ప్రకృతి వ్యవసాయం సిబ్బందితో కలిసి తొలుత తూటికాడ కషాయాన్ని తయారు చేసి, దాని ప్రయోజనాలను వివరించారు. ప్రకృతి వ్య వసాయ పద్ధతులు అవలంభించాలని, తూటికాడ కషాయంను వరిపంటలో పిచికారీ చేస్తే దోమపోటు, తెల్లదోమ, సుడిదోమ తెగుళ్లు నివారించవచ్చన్నా రు.

సంపూర్ణ ఆరోగ్యానికి 'సురక్ష'

• ఎమ్మెల్యే జోగారావు



బలిజిపేట: అంపావల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం వద్ద రోగిని ఆరా తీస్తున్న ఎమ్మెల్యే జోగారావు

బలిజిపేట:

ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించి వారిని సురక్షంగా ఉంచడం సీఎం జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. ఈ మేరకు మంగళవారం బలిజిపేట మండలంలోని అంపావల్లిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా శిబిరంలో ప్రతి కౌంటర్‌కు వెళ్లి రోగులకు ఎటువంటి వైద్యసేవలందుతున్నాయి, ఏఏ రకాల మందులు అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకంతో ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. ఈ పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఇంటివద్దకే వైద్యసేవలు అందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగమణి, జెడ్పీటీసీ ఎ.రవికుమార్, మండల ఉపాధ్యక్షుడు వి.సాయిరాం, పీఏసీఎస్ అధ్యక్షుడు పకీరునాయుడు, జి.సత్యంనాయుడు, ఎంపీడీఓ విజయలక్ష్మి, వైద్యాధికారులు సందీప్‌రెడ్డి, శశిధర్, ఆర్.ఊహ, పి.అప్పారావు, సిబ్బంది, వివిధ గ్రామాలకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష గొప్ప కార్యక్రమం

జగనన్న ఆరోగ్య సురక్ష పథకం గొప్ప కార్యక్రమమని ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ అన్నారు. ఈ మేరకు బలిజిపేట మండలంలోని అంపావల్లిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. శిబిరానికి వచ్చిన రోగుల వివరాలు, వారికి తగిన విధంగా వైద్యసేవలు అందుతున్నాయా? లేదా? అనేది అడిగి తెలుసుకున్నారు. వైద్యులు అందిస్తున్న సేవల వివరాల గురించి ఆరా తీశారు. రోగులకు మందులు ఉంచుకునే కిట్లను పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడేవారు ఉంటే అటువంటి వారికి ఉచితంగా వైద్యసేవలందించేందుకే ఈ పథకం ప్రవేశపెట్టారని, దానికి అనుగుణంగా వైద్యసేవలు అందించాలని వైద్యులను కోరారు. కార్యక్రమంలో రాజేష్, ఎస్.సురేష్, నాయకులు పాల్గొన్నారు.



బలిజిపేట: అంపావల్లిలో జగనన్న ఆరోగ్య సురక్షలో వైద్యులనుంచి వివరాలు తెలుసుకుంటున్న జమ్మాన ప్రసన్నకుమార్

అందరికీ ఆరోగ్య భద్రత కోసం

సీతానగరం: జగనన్న ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లోని ప్రజలందరికీ ఆరోగ్య భద్రత కల్పించడానికే జగనన్న ఆరోగ్యసురక్ష పథకం ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. ఈ మేరకు సీతానగరం మండలంలోని దయానిధిపురంలో పెదంకలాం పీహెచ్‌సీ డాక్టర్ రాధాకాంత్ ఆధ్వర్యంలో స్పెషలిస్ట్ డాక్టర్లతో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిబిరంలో వైద్యులు అందిస్తున్న సేవలు, రోగులు పాల్గొన్న హాజరు తీరు, ప్రజలకు అందుతున్న ఆరోగ్య పరీక్షలతో పాటు ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి. కృష్ణమహేష్‌రెడ్డి, ఈఓపీఆర్డీ కె.కుమారవర్మ, ఎంఈఓ జి.సూరిదేముడు, జెడ్పీటీసీ మామిడి బాబ్జీ, వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు బి.శ్రీరాములునాయుడు, సర్పంచ్ టి.రామారావు, మాజీ సర్పంచ్ వై రాధాకృష్ణ, ఎంపీటీసీ వై.అరుణకుమారి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.తిరుపతిరావు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కె.శ్రీనివాసరావు, బి.తిరుపతి రావు, అప్పలనాయుడు, వై శివున్నాయుడు, పారినాయుడు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు వైద్య అధికార సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

అప్పయ్యపేటలో ఆరోగ్య సర్వే

జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అమలులో భాగంగా సీతానగరం మండలంలోని పెదభోగిలి మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న అప్పయ్యపేటలో మంగళవారం వైద్య సిబ్బంది ఇంటింటి ఆరోగ్య సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సర్వే కార్యక్రమాన్ని సచివాలయ కన్వీనరు బి.సూర్యనారాయణ పరిశీలించారు. ఈ మేరకు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ప్రజలందరికీ ఆరోగ్యభద్రత కల్పించడానికి జగనన్న ఆరోగ్య సురక్ష అనే బృహత్తరమైన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు.

దయానిధిపురంలో సందర్శించిన జమ్మాన

మండలంలోని దయానిధిపురంలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష ఉచితవైద్య శిబిరాన్ని ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ సందర్శించారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఉచితవైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

రోడ్డు పనులు పూర్తిచేయాలి



రోడ్డు పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జోగారావు

బలిజిపేట: మండలంలోని వంతరాం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి అంపావల్లి వరకు జరుగుతున్న బీటీ రోడ్డు పనులను ఎమ్మెల్యే జోగారావు మంగళవారం పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. సుమారు రూ.25లక్షల వ్యయంతో 450మీటర్ల రోడ్డు పనులు జరుగుతున్నాయి. అంపావల్లి సమీపంలో ఉండే గెడ్డ వద్ద రోడ్డు కోతకు గురికాకుండా ఉండేందుకు రిటైనింగ్ వాల్ అవసరం అవుతుందని గుర్తించి దాని నిర్మాణానికి నిధులు మంజూరయ్యేందుకు అధికారులతో సంప్రదించనున్నట్లు ఎమ్మెల్యే జోగారావు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగమణి, జెడ్పీటీసీ ఎ.రవికుమార్, మండల ఉపాధ్యక్షుడు సాయిరాం, గ్రామస్తులు, వివిధ గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

త్వరలో నారాయణపురం వంతెన ప్రారంభం

నారాయణపురం వంతెనకు రెండు వైపులా బీటీ రోడ్ల నిర్మాణం పూర్తిచేసి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా త్వరలో ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే జోగారావు తెలిపారు. ఈ మేరకు నారాయణపురం వంతెనను, వేయాల్సిన బీటీ రోడ్లను ఆయన మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగమణి, జెడ్పీటీసీ ఎ.రవికుమార్, మండల ఉపాధ్యక్షుడు సాయిరాం, ఎంపీటీసీ రామకృష్ణనాయుడు, సన్నిబాబు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం సందర్శన



వైద్యసేవలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ

సాలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పేదల చెంతకే వైద్యాన్ని తీసుకువచ్చారని మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్ అన్నారు. పట్టణంలో 7వ సచివాలయానికి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద మంగళవారం నిర్వహించిన వైద్యశిబిరంలో మున్సిపల్ చైర్‌పర్సన్, మండలంలో పెదపదం సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఆవశ్యకతను వివరించారు. ఈ శిబిరాల్లో జరుగుతున్న వైద్య పరీక్షల తీరును పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జయరాం, ఎంపీడీఓ పార్వతి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ శివకుమార్, పార్టీ మండలాధ్యక్షుడు సువ్వాడ భరత్‌శ్రీనివాస్, జేసీఎస్ మండల కన్వీనర్ కళ్లేపల్లి త్రినాధరావు, ప్రజా ప్రతినిధులు, వైద్యాధికారులు, అధికారులు, సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే అందరికీ ఆరోగ్యం



మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ జగన్నాథరావు

సీతానగరం: ప్రజలు పౌష్టికాహారం తీసుకున్నప్పుడే ఆరోగ్యవంతంగా ఉంటారని గుర్తించాలని డీఎంహెచ్‌ఓ బి.జగన్నాథ రావు అన్నారు. ఈ మేరకు మండలంలోని దయానిధిపురంలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష ఉచితవైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష ఉచితవైద్య శిబిరాలు నిర్వహిస్తోందన్నారు. ప్రజలకు స్పెషలిస్ట్ డాక్టర్లతో ఉచిత వైద్యశిబిరాల్లో నాణ్యమైన వైద్యసేవలందించడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఐసీడీఎస్ అధికారులు ఏర్పాటు చేస్తున్న పౌష్టికాహార స్టాల్స్ నుద్దేశించి మాట్లాడుతూ ప్రజలు పౌష్టికాహారం తీసుకోనందునే అనేక రకాల వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. ఆకుకూరలు, కాయ గూరలు నిర్దేశించిన పాళ్లలో తీసుకుంటే వ్యాధులు దరిచేరవన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష ఉచితవైద్య శిబిరాలను ప్రజలు వినియోగించు కోవాలని కోరారు.

వర్షాధార భూముల్లో ఎండుతున్న వరిచేలు



వరిపంటను పరిశీలిస్తున్న తహసీల్దార్ ఎన్వీ రమణ, ఏఓ ఎస్.అవినాష్

సీతానగరం: వర్షధారంపై ఆధారపడి మండలంలోని రైతులు సాగు చేస్తున్న వరి పంటలు అక్కడక్కడ నీటి ఎద్దడికి గురై ఎండిపోతున్నాయి. ఈ మేరకు నిడగల్లు, ముత్యాలదొరవలస గ్రామాల్లో వాడిపోయిన వరి చేలను తహసీల్దార్ ఎన్వీ రమణ, మండల వ్యవసాయాధికారి ఎస్.అవినాష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎన్వీ రమణ మాట్లాడుతూ మండలంలోని ఆరు గ్రామాల్లో వర్షధారంపై ఆధారపడిన వరి చేలు ఎండిపోవడంతో పంటనష్టంపై ప్రాథమిక అంచనా వేసి జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని తెలియజేశారు. వ్యవసాయ అధికారి అవినాష్ మాట్లాడుతూ నిడగల్లు, కోట సీతారాంపురం, వెన్నెల బుచ్చింపేట, సూరంపేట పెదభోగిలిలో వర్షాభావంతో వరి ఎదపంటలు సుమారు 56 ఎకరాల వరకు నష్టపోయి ఉండవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల రైతులు, వ్యవసాయ సహాయకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

సాదాసీదాగా సామాజిక తనిఖీ ప్రజావేదిక



మాట్లాడుతున్న డ్వామా పీడీ రామచంద్రరావు

మక్కువ: మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎన్‌ఆర్‌జీఎస్ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం డ్వామా పీడీ కె.రామచంద్రరావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీపీ మర్రి పారమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు మావుడి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ శ్రీనివాసరావు మాట్లాడుతూ కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్‌లు సక్రమంగా పని చేయడం లేదని, అటువంటి వారిని ఉపేక్షించరాదన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులు జరిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇష్టారాజ్యంగా వ్యవహరించే ఫీల్డ్ అసిస్టెంట్‌లపై చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వీఆర్‌ఎస్ ప్రాజెక్ట్ పరిధిలో కాలువల్లో పూడికలు తొలగిస్తే, రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అనంతరం ఏప్రిల్ 2022 సంవత్సరం నుంచి 2023 జూలై 31వరకు మండలంలోని అన్ని పంచాయతీల్లో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులపై ఎస్‌ఆర్‌పీ ఎం.త్రినాధరావు ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ బృందం పరిశీలన చేసి, గ్రామసభల ద్వారా పలు అంశాలను గుర్తించారు. సామాజిక తనిఖీ ప్రజావేదిక ద్వారా వివరించగా కీలక అంశాలు బట్టబయలయ్యాయి. పింఛన్ల విషయంలో కొన్ని అక్రమాలు చోటు చేసుకున్నట్టు గుర్తించారు. ఉపాధి మస్తర్ల విషయంలో కూడా అక్రమాలు జరుగుతున్నట్టు వెల్లడైంది. ఏపీడీ శ్రీహరి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు మావుడి రంగునాయుడు, ఎంపీడీఓ సిహెచ్.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే చర్యలు

రామభద్రపురం: ట్రాఫిక్ అంతరాయం కలిగించే వాహన చోదకులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తిరుమలరావు హెచ్చరించారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ సురేంద్రనాయుడుతో కలిసి విలేకరులతో కలిసి మాట్లాడిన ఆయన మండల కేంద్రం అంతరాష్ట్ర కూడలి కావడంతో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుందని, డ్రైవర్లు రోడ్డుపైనే ఆ టోలు నిలపడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం క లుగుతోందన్నారు. స్థానిక ఆర్‌టీసీ కాంప్లెక్స్ ఆ వరణలో ఎక్కువసేపు వాహనాలు నిలబెట్టడం వల్ల ప్రజలు, ఆర్‌టీసీ బస్సుల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందన్నారు. ప్రతిఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు తోడ్పడాలని కోరారు.

చేనేత పరిశ్రమను అభివృద్ధి చేయండి

• హ్యాండ్‌లూమ్స్ టెక్నికల్ ఎ.డి ధర్మారావు



సమావేశంలో మాట్లాడుతున్న ధర్మారావు

బలిజిపేట: చేనేత పరిశ్రమను అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని హ్యాండ్‌లూమ్స్ టెక్నికల్ ఎ.డి ధర్మారావు అన్నారు. ఈ మేరకు బలిజిపేట మండలంలోని నారాయణపురంలో చేనేత కార్మికులతో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణపురంలో చేనేత క్లస్టర్ ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. అందుకు మొదటి విడతగా 90శాతం రాయితీపై 17సోలార్ లైట్లు, 6మగ్గాలకు షెడ్లు మంజూరయ్యాయని చెప్పారు. రానున్న రోజుల్లో మరిన్ని రాయితీలతో అవసరమైన సామగ్రి మంజూరయ్యే అవకాశాలున్నాయని తెలిపారు. వాటితో చేనేత పనిని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ పరిశ్రమకు రానున్న రోజుల్లో మంచి ఆదరణ లభిస్తుందని చెప్పారు. చేనేత కార్మికులకు ఒక భవనం ఏర్పాటు చేసుకోవాలని అందుకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. క్లస్టర్‌ను సమర్థవంతంగా నడుపుకోవాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. కార్యక్రమంలో ఏడీఓ వెంకటరమణ, సొసైటీ పెద్దలు కె.వీర్రాజు, కె.అప్పారావు, సీహెచ్.నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో ఇళ్ల నిర్మాణం పూర్తిచేయాలి

• ఐటీడీఏ పీఓ సి.విష్ణుచరణ్



సమావేశంలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీఓ సి.విష్ణుచరణ్

పార్వతీపురం టౌన్: అందరికీ ఇళ్లు పథకంలో మంజూరైన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి వెంటనే ప్రారంభించాలని హౌసింగ్ అధికారులను ఐటీడీఏ పీఓ సి. విష్ణు చరణ్ ఆదేశించారు. గృహనిర్మాణాలపై సాలూరు నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు మంజూరై ఇంకా నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై అవగాహన కల్పించి వెంటనే ప్రారంభించేలా ప్రోత్సహించాలని చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు గృహాల నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జగనన్న కాలనీల్లో నిర్మాణం వేగవంతంగా చేసి పూర్తి చేయడానికి అవసరమైన మౌలిక సదుపాయాల కొరత లేకుండా చూడాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ డిప్యూటీ ఇంజినీర్లు, సహాయ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ఫలితాల విడుదల

రాజాం: దక్షిణభారత హిందీ ప్రచారసభ, మద్రాసు నిర్వహించిన హిందీ పరీక్షల ఫలితాలు విడుదలైనట్లు హిందీ ప్రచారక్ కె.మధుసూదనరావు ఓ ప్రకటనలో మంగళవారం తెలిపారు. స్థానిక పట్టణంలో ఆగస్టు నెలలో పరిచయ్, ప్రాథమిక, మధ్యమ, రాష్ట్ర భాష, ప్రవేశిక పరీక్షలు జరిగాయని, ఇప్పుడు వీటి ఫలితాలు విడుదల చేశారని పేర్కొన్నారు. ఫలితాల కోసం అభ్యర్థులు ఫోన్ నెంబర్ 9949917365ను సంప్రదించాలని కోరారు.

ప్రజల ముంగిటకే వైద్య సేవలు



పాచిపెంట: కోటికిపెంటలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో బుక్‌లెట్ అందజేస్తున్న ఎంపీపీ బద్నాన ప్రమీల, ప్రజాప్రతినిధులు



మక్కువ: చెముడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ శ్రీనివాసరావు

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వినూత్నంగా తలపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల చెంతకే వైద్య సేవలు అందుతున్నాయని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా పలు చోట్ల మంగళవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. శిబిరాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్

అన్నపూర్ణగా అమ్మవారు



పార్వతీపురం టౌన్: బెలగాం వెంకంపేట గోరీల వద్ద అమ్మవారు



పార్వతీపురం టౌన్: కొత్తవలసలో అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు

దేవీ నవరాత్రుల్లో భాగంగా అమ్మవారిని రోజుకో రూపంలో అర్చకులు, కమిటీ సభ్యులు అలంకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో అమ్మవారు మంగళవారం అన్నపూర్ణా దేవిగా దర్శనమిచ్చారు.

– పార్వతీపురం టౌన్



పార్వతీపురం టౌన్: అన్నపూర్ణాదేవి అవతారంలో ఇప్పలపోలమ్మ వారు



బలిజిపేట: అజ్జాడలో అన్నపూర్ణాదేవి అవతారంలో పూజలు అందుకుంటున్న అమ్మవారు